# ఓమిక్రాన్



డా॥ కోటి కాపుగంటి

రాత్రి11:00 గంటలు.

హైదరాబాద్ నగరం.

బంజారా హిల్స్ రోడ్ నెంబర్ 7

డాక్టర్ పల్లవి ఇంట్లో ఫోన్ మోగింది.

" హలో ఎవరు"

" నేను రాహుల్ని ".

" చెప్పు రాహుల్ ఈ టైంలో ఫోన్ చేసావ్ ఏంటి..?

" పల్లవి నేను చెప్పేది జాగ్రత్తగా విను మరో కొన్ని గంటల్లో....ఇండియాలో... ఓ కొత్త వైరస్ రాబోతుంది".

" నీకెలా...? తెలుసు...?"

" నేను చెప్పేది ముందు విను పల్లవి.ఆ తర్వాత ప్రశ్నలు వేద్దువు గాని "

"ఒ.కే"

"ఇది గతంలో మనం చూసిన సార్స్ ,మెర్స్, కరోనా కంటే 100 రెట్లు ప్రమాదకరమైంది.

"అవునా..?"

"అవును నువ్వు కొన్ని రోజులు అస్సలు బయటకు వెళ్ళోద్దు సరేనా...?"

"సరే...!"

"ఇంతకీ అమ్మ ఎలా ఉంది...? ఈ మధ్య అమ్మ దగ్గరికి వెళ్ళావా....?" ఆత్రంగా అడిగాడు రాహుల్ . రాహుల్ చైనాలో వ్యూహన్ సిటి లొ... సైంటిస్ట్ గా...పనిచేస్తునాడు .పల్లవి అతని మేనమామ కూతురు.

" అత్తయ్య బాగానే ఉంది నువ్వు ఎప్పుడు వస్తావు అని జవాబు లేని ప్రశ్న అడుగుతుంది"

ఓకే ఈ సంవత్సరం ఖచ్చితంగా...వస్తాను ఇంతకీ ....హౌ ఈజ్ హెర్ హెల్త్...?"అడిగాడు రాహుల్.

"ఈమధ్య వారం క్రితం బీపీ, షుగర్ చెక్ చేశాను. మామిడిపల్లు తినేస్తుందేమో....! షుగర్ కొంచెం ఎక్కువగా ఉంది."

"వద్దని చెప్పు"

"చెప్పాను కానీ ఆవిడ నోరు కట్టడం లేదు."

"ఓకే వీలైతే....మా అమ్మ ను కూడా ఇంటికి తాళాలు వేసి మీ ఇంటికి వచ్చేయ్యమని చెప్పు."

" ఏం జరిగింది రాహుల్ ఎందుకు అంత కంగారు పడుతున్నావ్...? పల్లవి కంగారు గా... అడిగింది

"ఇండియాలో త్వరలో జరగబోయే విపత్తు తలుచుకుంటే నాకు చాలా భయమేస్తుంది

"ఏంటది...?"

"నోటా పల్మనరి సింద్రోం N.P.S  దీన్ని షార్ట్ ఫామ్ లో నోటా వైరస్ అంటారు.

" అంటే ...అమాయకంగా....అడిగింది పల్లవి.

" ఇది చాలా భయంకరమైన వైరస్ పల్లవి. కరోనా  కంటే 100 రెట్లు ప్రమాదకరమైనది. గాలి ద్వారా నీటి ద్వారా చివరికి రక్తం ద్వారా కూడా ఇది ఒకరి నుంచి ఒకరికి సులువుగా వ్యాపిస్తుంది."

" నిజమా...?"

" అవును ఈ వ్యాధి సంక్రమిస్తే రోగి కొన్ని గంటల్లోనే రక్తం కక్కుతూ చనిపోతాడు బ్రతికే ఛాన్స్  చాలా తక్కువ"

" సరే కంగారు పడకు నేనిక్కడ అత్తయ్య నూ  అమ్మ నూ.... జాగ్రత్త చూస్తాను

"రాహుల్ ఒక విషయం చెప్పు ఇంతకీ ఇదంతా నీకు ఎలా తెలిసింది..."?  పల్లవి మాట్లాడుతుండగా అవతల నుంచి ఫోన్ కట్ చేసాడు రాహుల్.

ఫోన్ ఎవరు?పక్కనుండి అడిగింది పల్లవి తల్లి అనుసుయ.

"రాహుల్ బావ "

"ఏమంటాడు...?"

"ఎదో డెడ్లీ వైరస్ ఇండియా వస్తుందట" దుప్పటి ముసుగు వేసుకుని విసుగ్గా చెప్పింది పల్లవి.

.

* * *

ఉదయం లేవగానే...అనసూయ పేపర్ తీసి చూడటం మొదలు పెట్టింది.

ఆమె కెందు కో మేనల్లుడు రాహుల్ చెప్పింది నిజమనిపించింది.గతం లో...కరొనా గురించి కూడా రాహుల్ చెప్పింది నూటికి నూరు పాల్లు నిజం అయ్యింది.

అలా పేపర్ వెతుకుతున్న అనసూయ కి ఒక భయంకరమైన వార్త కనిపించింది.

"పల్లవి....పల్లవి" పేపర్ పట్టుకుని బెడ్ రూం లోకి పరిగెట్టింది  అనుసూయ

"ఎంటంమ్మా...? పొద్దున్నే....ఈ కేకలు". పల్లవి విసుగ్గా పైకి లేచింది.

"భారత దేశం  మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని ఇండోర్ నగరంలో.... గుర్తు తెలియని వైరస్ ప్రబలడంతో ఈ  రోజు నలుగురు మరణించారు. దీంతో అక్కడి ప్రజలు తీవ్ర ఆందోళన చెందుతున్నారు."అనసూయ ఆ వార్త చదవ గానే...పల్లవి ఒక్క ఉదుటున లేచి తల్లి చేతి లో పేపర్ లాక్కుని తానూ చదవటం మొదలు పెట్టింది.

" డాక్టర్లు గుర్తుతెలియని వైరస్ సోకిన రోగుల నుంచి రక్తనమూనాలను సేకరించి భోపాల్ నగరంలోని వైరాలజీ ల్యాబోరేటరీకి పంపించారు. రక్తనమూనాల్లో...ఆ నలుగు రి కి ఫ్లూ లక్షలున్నా గుర్తు తెలియని వైరస్ ఎదో సొకిందని రోగనిరోధక శక్తి పూర్తిగా తగ్గడంతో మరణాలు సంభవిస్తున్నాయని వైద్యులు చెప్పారు."

"అమ్మా బావ చెప్పింది అంతా జరిగి పోతుంది.మనం చాలా జాగ్రత్త గా ఉండాలి".

"అవును పల్లవి నువ్వు అర్జెంటు గా అత్తయ్య ని ఇక్కడికి తీసుకు వచ్చేయ్...!"కూతురి కి చెప్పింది అనసూయ.

రాహుల్ తల్లి భార్గవీ అనసూయ అన్న భార్య రాహుల్ తండ్రి చిన్నప్పుడే చనిపోతే...ఒక్క గానొక్క కొడుకు రాహుల్ ని ఆమె పెంచి పెద్ద చేసి ఒక గొప్ప సైటిస్ట్ ని చేసింది.

*   *   *

సరిగ్గా అప్పటి కి అంటే ఇండియా లో N.P.S  అనే డెడ్లీ వైరస్ ప్రవేశించడాని కి నెల రోజుల ముందు.

.      "జపాన్ లోని ఉత్తర క్యూషో లో... ఓ వింత వ్యాధి సోకి ఈరోజు 39 మంది చనిపోయారు మరో 20 మంది తీవ్ర అస్వస్థతతో టోక్యోలోని రెడ్ క్రాస్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు". టీవీ లో యాంకర్ 'సూకి' న్యూస్ చదువుతూ... ఉంది.

"చనిపోయిన వారంతా... ఊపిరి తీసుకోవడంలో... ఇబ్బంది పడుతూ... నోటి నుండి రక్తం కక్కుతూ చనిపోయారు." టీవీలో న్యూస్ చూస్తున్నా 'లీ'కుర్చీలోంచి ముందుకు వంగి టీవీ వాల్యూమ్ మరింత పెంచాడు

"ఈరోజు ఉత్తర క్యూషోలో చనిపోయిన వారంతా భూగర్భ గని కార్మికులు. వీరంతా 10 రోజుల క్రితం చైనాలోని 'ఆషియొ కాపర్ మైన్స్' లో పనిచేశారు".

"ఉత్తర క్యూషోలో.... చాలాకాలం మూతబడి ఉన్న ఈ గని ఈమధ్య తెరవబడింది".

"ఆషియొ కాపర్ మైన్స్ కాలుష్యం కారణంగా చాలా కాలం నుండి  మూతపడి ఉంది ఈ మధ్య జపాన్ గవర్నమెంట్ ప్రఖ్యాత 'అకాకో' మైన్స్ ప్రైవేట్ లిమిటెడ్ వారికి ఈ గని  లీజ్ కి ఇచ్చింది.

"మిస్టర్ 'లీ'ఇదిగో.... వేడివేడిగా....నీకు ఇష్టమైన బ్లాక్ కాఫీ"డాక్టర్ 'సరా' వంట గదిలోంచి అరుస్తూ....హాలు లోకి వచ్చింది. డాక్టర్ సరా లీ భార్య.

"ష్.... ముక్కు మీద వేలు వేసుకుని మాట్లాడవద్దు అన్నట్టు టీవీ వైపు చూపిస్తూ....సైగ చేసాడు  లీ.

టీవీలో భర్త ఏదో ఇంపార్టెంట్ విషయాన్ని చూస్తున్నాడని గ్రహించిన సరా  తాను కూడా ఎదురుగా...ఉన్న టీవీ వైపు దృష్టిసారించింది.

"గుర్తు తెలియని ఓ వింత వ్యాధితో ఒక్కసారిగా 39 మంది చనిపోవడంతో... ఇప్పుడు ప్రపంచమంతా... జపాన్ వైపు చూస్తుంది గద్గద  స్వరం తో ఆ  యాంకర్ ఇంకా చెబుతూనే....ఉంది

"ఏమయ్యింది లీ ఏం జరిగింది...?"

"జపాన్ లో ఏదో కొత్త వైరస్ వచ్చిందంట...! ప్రజలు రక్తం కక్కుకుని చనిపోతున్నారు"లీ చెప్పాడు.

సరా స్థానువులా... ఉండి పోయి భయం భయంగా టీవీ వైపు చూసింది.

సరా ఒక సామాన్యమైన గృహిణి మాత్రమే కాదు  ఒక ప్రముఖ డాక్టర్ కూడా....

"జపాన్ లో మొదలైన ఈ వింత వ్యాధిని పరిశోధించడం కోసం వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ ప్రతినిధులు త్వరలో... తమ ప్రధాన కార్యాలయం స్విజర్లాండ్ నుండి జపాన్ బయలుదేరుతున్నారు."

"ఇంతకు ముందు వచ్చిన సార్స్.. మెర్స్..కరోనా కంటే ఈ వైరస్ చాలా ప్రమాధమైనది ...."టీవీలో యాంకర్ మాట పూర్తి కాకముందే డాక్టర్ సరా రిమోట్ తో టి.వి  స్విచ్ ఆఫ్ చేసింది.

"సరా ఏమిటి  ఈ పిచ్చి పని టీవీ ఎందుకు...? ఆపావు...?" లీ కోపంగా అరిచాడు.

"వద్దు లీ...వద్దు. భూమి మీద  జరగవలసినవన్నీ అలా... జరుగుతూనే ఉంటాయి. మీరు రాత్రంతా నిద్ర మానేయటం ...గంటల తరబడి టీవీ చూడడం... నేను భరించలేను" డాక్టర్ సరా కోపంగా ....అంటూ కిచెన్లోకి విసురుగా వెళ్ళి పోయింది.

"కూల్ డార్లింగ్ కూల్... నీ భర్త బాధ్యత గల కంపెనీలో...సైంటిస్ట్ అన్న విషయం మరిచి పోతున్నావు".లీ ఆమె వెనుక వెళ్లి భుజం మీద చెయ్యి వేస్తు....అన్నాడు.

"కావచ్చు కానీ మీ ఉద్యోగాన్ని ఆఫీసులో మాత్రమే ...చెయ్యండి.మీ ఆఫీసులో పని చేస్తున్నా 100 మంది ఉద్యోగుల్లో మీరు ఒకరి గా ఉండండి పోయినసారి కరోనా వచ్చినప్పుడు ఏం చేశారు"

"ఏం చేసాను...?" అమాయకంగా అడిగాడు లీ.

"పరిశోధనలు అంటూ... ఆ ఫిష్ మార్కెట్ లో మాస్కులు లేకుండా గంటల తరబడి గడిపి కరోనా బారిన పడ్డారు"

"సారీ....సరా అది నా ఉద్యోగం."

"కానీ అక్కడున్న అందరికంటే ఎక్కువగా మీరు ఇన్వాల్వ్ అవ్వద్దు.

"ఒకే...!"

"అసలు బీజింగ్లో నువ్వు అందరిలా గవర్నమెంట్ జాబ్ చేస్తా వనుకున్నాను. నేను కూడా నా వృత్తి మీద అనేక కలలు కన్నాను.సరా కళ్లు తుడుచుకుంటూ అంది.

"సరా ఇప్పుడేం జరిగిందని ఎందుకు అలా ఫీల్ అవుతున్నావు...? లీ అమె మొఖం పైకెత్తుతూ....అన్నాడు

"ఏం జరగాలి ...? లీ....జీవితంలో అన్నింటికన్నా... ముఖ్యమైనది ప్రాణం. కానీ....నువ్వు పదే పదే ఆ ప్రాణంతో ....చెలగాటం ఆడుతున్నావ్...!

"లీ వ్యూహాన్ లో ఇనిస్టిట్యూట్ ఆఫ్ వైరాలజీ లో ....క్లినికల్ సైంటిస్ట్. లీ అంతకంటే ముందు బీజింగ్లో 'బీజింగ్ అగ్రికల్చర్ యూనివర్సిటీ'లో పని చేసేవాడు అక్కడే ఆయనకు డాక్టర్ సరా పరిచయమైంది.

"డాక్టర్ సరా అప్పుడు బీజింగ్లో... 'క్యాపిటల్ మెడికల్ యూనివర్సిటీ'లో పని చేసేది అక్కడి నుండే నెలకొకసారి బీజింగ్ అగ్రికల్చర్ యూనివర్సిటీ కి మెడికల్ క్యాంపు కోసం వెళ్ళేది.

"లీ అక్కడే... ఆమెను చూసి ప్రేమలో... పడ్డాడు పదే పదే బీ.పీ చూడమని షుగర్ చెక్ చేయమని లీ  ఆమె వెనక పడేవాడు.

"చివరికి వాళ్ళిద్దరి మధ్య ప్రేమ చిగురించింది అది పెళ్లిదాకా ప్రయాణించింది.అక్కడి దాకా  అంతా బాగానే ఉంది కానీ ఈ మధ్య లో....

లీ కి వ్యూహాన్ వైరాలజీ ల్యాబ్ లో పని చేయడానికి ఆఫర్ వచ్చింది

లీ చిన్ననాటి మిత్రుడైన సీనియర్ సైంటిస్ట్

'సునావో' అతని కి ఈ అవకాశం ఇప్పించాడు.

సరా ఒప్పుకోలేదు. కానీ లీ తనకు వచ్చిన  అవకాశాన్ని పోగొట్టుకోవడం ఇష్టం లేక "భార్యకు కూడా చెప్పకుండా వెళ్లి వ్యూహాన్ వైరాలజీ ల్యాబ్ లో జాయిన్ అయ్యాడు".

బీజింగ్ నుండి వ్యూహన్ సిటీ దాదాపు వెయ్యి కిలోమీటర్ల దూరం ఇద్దరు వేరువేరుగా ఉద్యోగాలు చేసి ఒకే చోట కలసి ఉండడం అసాధ్యం.

అందుకే...సరా చేసేదిలేక తన చేస్తున్న ఉద్యోగం వదిలి బీజింగ్ నుండి భర్త వెనుక వ్యూహన్ వెళ్ళిపోయింది.

*　　*　　*

ఆ సాయంత్రం వ్యూహాన్ లోని ఓ ప్రైవేట్ అపార్ట్మెంట్ లో... ఎన్.వి.ఐ రహస్య సమావేశం జరిగింది.

N.V.I  అంటే.... న్యూ వైరస్ ఇన్నోవేషన్ టీమ్.

అమెరికా రష్యా లాంటి అగ్ర దేశాలు రెండో ప్రపంచ యుద్ధ సమయంలో విపరీతంగా...

జీవాయుధాలు  తయారు చేశాయి

ఆంత్రాక్స్, బ్రూసెల్లోసిస్ ,తులరేమియా వంటి అనేక వ్యాధులను.... జంతువులకు,మనుష్యులకు ఎక్కించి వాటి ద్వారా జీవాయుధ  యుద్ధం చేశారు.

కానీ.... 1969 జి-8 సదస్సులో... యుద్ధాలలో... జీవాయిధాలు కానీ... రసాయన బాంబులు కానీ... వాడకూడదు మరియు ఉపయోగించ కూడదు. అని చట్టం తీసుకు వచ్చారు.

అప్పటి నుండి అమెరికాలాంటి దేశాలకు కళ్లెం వేసినట్టు అయ్యింది  అందుకే ఇప్పుడు అమెరికా జి-8 లో  లేని పాకిస్తాన్,బర్మా,చైనా వంటి చిన్న దేశాల మీద దృష్టి సారించింది.

నిజానికి చైనాలో వ్యూహాన్ వైరాలజి బీజింగ్ లో ఉన్న అనేక వైరాలజీ ల్యాబ్ లు బయో విపన్స్ తయారు చేయడానికి ఉద్దేశించినవి కాదు.

కేవలం మానవ జాతిని ఇబ్బందిపెట్టే అనేక వైరస్ లను కనుగొని వాటిని అంతం చేయడం కోసం నిర్దేశించినవి మాత్రమే...!

అమెరికా తన అవసరం కోసం చిన్న దేశాలకు పెట్టుబడి పెట్టి శాస్త్రవేత్తలను తన అదుపులోకి తీసుకుని....

కొన్ని రహస్య ఏజెన్సీలను ఏర్పాటు చేసింది వీటి ప్రధాన ఉద్దేశ్యం మూడవ ప్రపంచ యుద్ధంలో...జీవాయుధాలను తయారు చేయడం ఎన్.వి.ఐ కూడా ఇలాంటి సంస్థల్లో ఒక సంస్థ

సునావో మరియు లీ వ్యూహాన్ ఇనిస్టి ట్యూట్ ఆఫ్ వైరాలజీ ల్యాబ్ లో పని చేస్తున్నారు. వాళ్ళిద్దరూ చైనాలోనే పుట్టి పెరిగారు.

అయితే ప్రపంచానికి....కుటుంబానికి... చివరకు కట్టుకున్న భార్యలకు ....కూడా.... తెలియని విషయం వారిద్దరూ ఎన్.వి.ఐ లో సభ్యులు అని.

ఒక్క చైనాయే కాదు అమెరికా, జపాన్,సౌత్ కొరియా మరియు ఇండియా నుండి కూడా ఎన్.వి.ఐ లో సభ్యులు ఉన్నారు.

ఒకవేళ ఈ భూమి మీద మూడవ ప్రపంచ యుద్ధం జరిగితే మానవుడు కష్టపడకుండా యంత్రాలను వాడకుండా...

వేలసంఖ్యలో శత్రువులను చంపగలడు దానిపేరే జీవాయుధం

ప్రాణం ఉన్న జీవిని ఆయుధంగా వాడి మరో కొన్ని ప్రాణం ఉన్న మనుష్యులను చంపి వేయడం దీని ముఖ్య ఉద్దేశ్యం.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Omicron**

* * *